"ఏదున్న పమాధి - వాదుండపీరు !
పడిపోమ విడిపోమ ?
ఈపార యిసుక - యిదకుంటె పైపలా !
ఉనికి పని పెయ్యాల ! - ఉత్పత్తి కబురులా ?"—

అని ఈలేసుకుంటూ తిరోహితు డయ్యేడు.

.... .... .... .... ....

## అంతులేని రాజమార్గం

అది యొక మహావృక్షం. మఱ్ఱిచెట్టుకాదు, మద్దిచెట్టుకాదు, బూరుగుచెట్టుకాదు, దాని పేరు నాకు తెలియదు. అక్కడున్న వాళ్ళొకళ్ళూ చెప్పలేక పోయినారు. అయినాగానీ దాని స్వరూపం చాలా పెద్దది. చాలా విడ్డూరమైంది. ఎత్తు ఇరవై నిలువులు. వలం కొమ్మలు విడిచి కైవారం కొలిస్తే రావణాసురుడి ఇరవై చేతులు చాలవు కౌగిలించుకోడానికి. పూలుచూడొస్తే నీళ్ళల్లో కనబడే పద్మాలకు, మొఱకను బొడమే బ్రహ్మదండిపూలకూ మధ్యస్థప్పూలుగా వుంటాయి. నరికితే వేయి వేటులకైనా తఱుగని వంటచెఱుకు. ఆంజనేయులుకూడా ఊడబెఱుకలేని మొదలు. ముళ్ళుకూడా అక్కడక్కడున్నాయి ఏదిపందికున్నట్లు. ఆకులు అతి పచ్చా అతి చిక్కనా. ఆకారానికి కర్రపెండల పాకుల్లాగుంటాయి. కాని ఒకదానిమీ దొకటి, సూర్యకిరణాలు కూడా దూరేందుకు సందులేకుండా, అలా రాంభజన పెమ్మొ కొమ్మల్లాగుండడంచేత, అంతరువులుగల మేడెక్కుతూన్నట్టే చెట్టుకెగబ్రాకుతూంటే ! అసలు ఎగబ్రాకే వాడంటూ ఒక డుండాలి. మరిన్ని గ్లోబులు వ్రేలాడేలా వ్రేలాడి పొడుచుకొచ్చే

మొగ్గదానిది. కాయ లెల్లావుంటాయో కనిపెట్టడాని కంతలోనే పెద్ద గాలీ వాన వచ్చేళాయి. చెట్టువంకచూస్తూంటే, చెట్టంతా రివటలాగ ఊగిపోతూంది. టప టపా చినుకు పైనుండి పడ సాగింది, దాని మొదట అలికివుంది. అక్కడిసామా వికృడకు ఇక్కడిసామా నక్కడకు, ఎక్కడన్నా పొదికాగా ఆ చెట్టు చూపించదా అని ఆ చెట్టుకో తొర్రయినా వుండకపోతుందా అని, నరుకూరికే సర్దుతూవుంది ఒక జరలి.

నాకెన్నాళ్ళనుంచో ఆలోచన—" ఆ వృద్ధురాలా వృక్షాన్ని అసలు విడిచిపెట్టి ఏకాడకైనా పోకూడదా? ఎంత వర్షం కురిసినా దానిక్రిందనే తనువు తడుపుకుంటూ వుండేను!" అని. కాని కనిపెట్టే అవకాశం ఎన్నడూ ఆవఱకు కలుగలేదు. ఆనాడు కలిగింది. వర్ష మతిజోరుగా కురుస్తోంది. గాలి మరీ విసురుగా వీస్తోంది. ఆకాశం నల్లని మబ్బు నుత్తరించి మెఱపు నీతికి యుబ్బిపోయేని.

"వరదకుతోడు వానా?" అంటూ ఏదో నసుకుతూంది, అంత ఇదిలోను తానో పరాయి నఱుగు పరామర్శిస్తూ. "ఈ పంచను వండుకోండి! ఆ పంచను పండుకోండి! అని అంటే వాళ్ళ సొమ్మేంపోయింది? పక్కనున్న వెలమవారునయేతం అన్నారే ఈ చిక్కప్పు డెక్కడకు పోతారు. ఆ పాళం నోరెట్టు కనలేకపోయిందే నామరల? మళ్ళీ మెఱక వీధినుంచి" అని ఒకచే నణుగు ఒకచే గొణుగు రస్తా అమ్మట ప్రజమధ్య. కాని ఈ ముసిల్ది ఆ నఱుగు పరామర్శిస్తూవుంది, పేలిపోయిన గాజుబుడ్డి తీస్తూనూవుంది, కారిపోయే రేకుడబ్బా మూస్తూను వుంది. వాన! వాన! వాన! ఉహూహూహూహూ! అంటూ వణికి పోతూనూవుంది.

" ఏమి అమ్మా వరదకు ముందే వచ్చివున్నట్టున్నావు ఈ చెట్టు క్రిందకు నువ్వు ?" అని అడుగుదాం అని నాకు ముందు తోచింది కాని ఆమె యొక్క ఆ అవస్థలో అడిగితినా ఆమెకు అంద పోగొట్టినవాణ్ణి అవుతానేమోనని భయంవేసింది. ఇంతకూ నేచూచిన ముసిల్ది ఆనాటిదెవర్తో ఈనాటిదెవర్తో ? ఈమె నిజంగా వరదబాధితకావచ్చు " అని అనుకున్నాను.

" నీ యింటికంటా వరదవచ్చిందా ? నీదెక్కడ అసలు కాపురం ? నీయిల్లు కూలిపోయిందా ?" అని మంచి ఉద్దేశ్యంతో నే నడిగినా ఆమె అదో ఓఘూయిత్యపు శాపంలా అర్థం చేసుకుని ఎక్కడ తిట్టిపోస్తుండోనని భయంకూడా వేసింది.

ఇంతకూ ఝంఝూమారుతం. మత్తుగొలుపుతూవుంటే మొత్తేస్తూంది వాన ! అంతచెట్టూ అంతరాళంలో శివాడుతూంది. వ్రేళ్ళవంక చూచేని భూమి పగుల్లేదు. చెట్టు వ్రేళ్ళన్నీ మట్టి లోనే కప్పడివున్నాయి. పైనున్నవల్లా ముసిలిదాని కాలివ్రేళ్ళు. చెట్టు చివళ్లు చూచాను. చిఱుగలేదు. తఱుగరేదు. ముసిలిదాని చేతివ్రేళ్లు మాత్రం బిదలి బిక్కగా వున్నాయి. ఒక కొమ్మను వ్రేలాడగట్టిన ఉట్టి. ఊడిపడిపోకుండా పట్టుకునే ఉద్యమంలో ; తక్కినవన్నీ ఏమైనాసరే ఉట్టి తెగకూడదని ఆమె వాంఛితంలా తోచింది.

అయినా వాన ఎక్కువైనకొద్దీ, గాలి ఎక్కువైనకొద్దీ చెట్టు ఊగిసలాడే వెడవెలితిలో ఆమెకు ఒక ప్రశ్నవేయ బుద్ధి పుట్టింది. " రేత్రి నీకూటిమాటేమిటని ?" ఆమె దూరాన్నే వానలోనే ఎన్నటికి ఆరిపోని నెగ్గడిమంటలాంటి ఒకానొక మంటను చూపి—" అరుబయట, ముందు, వానరాకముందు,

రాజేసి రగులబెట్టి ఎసరదేశాను. ఇంట్లోకే [illegible] ముమ్మరంగా దిమ్మునకొట్టి కురిసేస్తూవుంది వాన! దేని [illegible] మానుతాది? అదిగో మంట పొయికింది, [illegible] చాటుగా పొయిగడ్డ లమర్చేనేమో భగభగ భగ్గున అగ్గి, గాదిలో వాడి సూపినట్టు దేదీప్యమానంగా వెలిగిపోతూంది. ఎసరు కళ పెళామంటూ శబ్దిస్తూ వినవస్తూవుంది వింతగావిను" అంటూ ఉట్టిమీదనుండి గుప్పెడు ఎఱ్ఱబియ్యం పట్టుకువెళ్ళి ఆ ఎసటిలో పోసింది. "అవిశాన! నాకూ వాళ్ళకూ మాపటికి గంజికి!" అంది తిరుగవచ్చి తడిసిపోయిన నెరిసిన జుట్టు ఆరబట్టుకుంటూ. ఎఱ్ఱటి బియ్యం పట్టుకు వెళ్ళిందని ఎల్లా అనగల్లానూ అంటే, ఒక గింజ నల్లనిబాడిలో పడింది—చెట్టుక్రింద చెట్టుమొలవదు. ఇంతకూ అది బియ్యపుగింజ, వండితే ఉరవాలిగాని మతోలా కాదు, "వాళ్ళంటూవున్నారు! నీవుకాక నీతిండిలో వంతుకు వచ్చే వాళ్ళింకావున్నారా?" అన్నాను. "ఉండు! ఈ చెట్టుకో తొఱ్ఱవుంది. నేను చూడగల్గాను. నెమకులాటలో! ముందు తొఱ్ఱలో వఱ్ఱ బుఱ్ఱ పెట్టనియ్యి, వఱ్ఱనీళ్ళు కారినా—మళ్ళీ తొంగోడానికి జాగా కనిపించదు" అంది. "ఈ కనపినమనే నేలమీదింకా ఈ రాత్రి తొంగోవాలనే నీయూహ?" అని అడిగాను. "బాబా వరదబాధితులకు వకలక్ష రెండులక్షలు మూడులక్షలు అంటూ కోటాను కోట్లయ్యేలా నిధులు ఏర్పరిచి, 'లోనులు'గా, హట్‌మెంట్లుగా; 'అంగీలు లుంగీలు'గా హవల్దార్లచేత సుబేదార్లచేత పంచిపెట్టిస్తున్నారు. నాకు నాటికీ నేటికీ ఇల్లూలేదు. వరదాలేదు. నేనేరకం బాధా ఒకరి కెరుక పరచిందిలేదు. ఈ మొక్క ఏలా అయితే పెరిగిందో ఆలా పెరిగాను ఏపుగావున్నప్పుడు నారూపుసూడని, పాపమొల్లని

పడుచుకుఱ్ఱకులేదు. దీపంపెట్టి ఎరుగను. నాజీవనం నూటొక్క-యేడుగా వొంటితీగ మీటించాను. ఈ చెట్టుక్రిందే. దాని పెంట దీనికే తుడుస్తూ, కంటిగూర్కు-గంటూ, ఉనుకుంటూ అరుబయట పొయ్యేట్టుక, పొగఅంతా పొలానికి, సెగ అంతా నాకు అన్నట్టు, ఆనందం పొందేను. ఈ మధ్యను వరదవచ్చిందటగా సామానుకు తగుల్లేదు ఆసారి. నాది మన్నెం మెఱక. అయితే కొత్తగా గట్లొయ్యడానికి, పారలేసుకు, గడ్డపారలేసుకు ఉప్పరులు వచ్చేరు, గుంటూరోళ్లో, నెల్లూరోళ్లో, వాళ్ళవూళ్లోను వాళ్ళ కిళ్ల లేవంట. వాళ్ళవూళ్లోను వాళ్ళకు పెళ్ళాలు లేరంట. అలాంటి రికామీ గాళ్ళిద్దరు, కవలల్లా ఒకడు బుజాన్ని పారేసుకు ఒకడు బుజాన్ని గడ్డపారేసుకు నాపై ఖరిచూచి ఈ పొద్దే బేరమాడు కున్నారు. వాళ్ళు రోజూ శేరు బియ్యం తేవడానికి, నేను మాపులు గంజికాచి పోయడానికి" అంటూ గొడవలాగు నుడవ జొచ్చింది. వానధాటి తగ్గినకొద్దీ ముసిలిదాని గొంతు ఖంగు ఖంగునా వీనుల్లో మోగింది. ప్రాయంలోవుంటే పళ్ళికతట్టుచ్చుకు వాళ్ళతో మచ్చిగ్గా వుండేదే కూడా కూడా !

దూరాన్నే ఆచ్ఛాదనలేక, ఆర్భాటంలేక, నల్లని శరీరం, నడుమునో పంచె చుట్టు, బుజాన్ని వాళ్ళ పనిముట్లు—ఆ వయసు వాళ్ళిద్దరూ రావడం గన్నాను. "మరి వాళ్లుతెచ్చే బియ్యం రేపటికా ?" అన్నాను. "బియ్యం ! బియ్యం ! అళ్ళకెవరిస్తారు ? రొక్కమే తెచ్చేరులాగుంది !" అంది ముసిల్ది. వాళ్లు దానిచేతిలో చెరో అర్ధరూపాయపడేసి చతికిలపడేలో—నేను మరి అక్కడ వుండడం మంచిది కాదనుకున్నాను. వాన వెలిసింది. గాలీ తగ్గింది. పొయిమీదున్న అటకమీది తవిశె ఉడికుడికి పడి పోతూనంది.

" గంజైతే కుసింత పొయ్యి ! వర్రుందా ఉప్పుందా ?" అని అడిగేరు ఉప్పర్లు. " ఉప్పు వానకు కరిగి నీరైపోనాది. వర్ర తొర్రలోవుంది. గంజి అయ్యేని ! నావో గుప్పెడు ' ఎఱడా ' బియ్యంవుంటే, ఒంటిపట్టు వెనట్లో పోశా " నంది. " బతికించావు మామ్మా !" అన్నారు, వాళ్ళిద్దరూను. " గండే పూడ్చమా? కడుపునిండే పొలమే మాడ్చమా మాం వుప్పరులం; గండిలు పూడ్చడానికే పుట్టాం ! ఉప్పు మా పేరులోనే వుంది. సప్పనైతే అయిందిగాని పప్పూకూడంతి వెచ్చెచ్చగా వుంది— ఇంకా కుసింతగంజి పొయ్యి !" అనే వాళ్ళవూసు నేను వారి నుండి దూరమయ్యేలో, ' హారన్ ' కొట్టినట్టు వినవచ్చింది.

నామనస్సులో ఒక మాదిరి మాంద్యం బయలుదేరింది. కష్టపడేవానికి ఇల్లుకట్టి ముందు ఇవ్వాలా ? నష్టపోయినవానికి పుష్టి గొలపాలా ? నష్టపోయినవాడొకప్పుడు కాకపోతే ఒకప్పు డన్నా నవనాగరికత ఎరిగున్నవాడు. పీడసలే ఎరుగడు, పీణ్ణి చూచేదెవరు ? అని అనుకొంటూ, అంతులేని రాజమార్గాన్నే నడిచేను వానిచివర స్వర్గముందా అన్నట్టు !

.... .... .... .... ....

## ఆ రోజుల్లో విన్న సంగతిమీద ఈ రోజుల్లో ఓ కల

పై పేరుతో ఒక కథ నేడు వ్రాయగల్గుతూ వున్నామూ అంటే— మావసతిగృహానికి వరద అనంతరం కొత్తగా దరుజుచేసి వెల్లవేయబట్టి అనుకోండి ; మతిపీన్ని శరత్కాలంకూడావచ్చింది. చిరుచలి ప్రారంభించింది తెల్లవాఱగట్ల. ఇంకా అనుకూలమైన